నేడు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-భోగాపురం: విద్య, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించా లని కోరుతూ ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వ ర్యంలో 12న విజయనగరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నట్టు ఫ్యాప్టో మండల ప్రతినిధులు పడాల చంద్రశేఖర్, ఆళ్ల వైకుంఠరావులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ అమలు చేయాలని, పాఠశాల విద్యను నిర్వీర్యం చేస్తున్న జి ఒ 117ను రద్దు చెయ్యాలని,సీపీఎస్ విధానం రద్దుచేసి ఒపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండు చేస్తూ శనివారం ఉదయం 7 నుండి సాయింత్రం 7గంటలు వరకు 12 గంటలు పాటు జరిగే ఈ ధర్నాలో మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరూ కచ్చితంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇది మహిళా సాధికారత ప్రభుత్వం : ఎంపీపీ బంటుపల్లి

విశాలాంధ్ర-డెంకాడ: జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మనమందరము ఎల్లవేళలా అండదండగా ఉండాలని కోరారు ముఖ్యమంత్రి అమలాపురంలో 0 వడ్డీ కార్యక్రమాన్ని ప్రారం భిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని డెంకాడ మండలం మోపాడు సచివాలయ పరిధిలో మహిళా సంఘాలతో కలిసి వీక్షించారు అనంతరం మండలంలోని 1378 సంఘాలకు గాను రెండు కోట్ల 20 లక్షల రూపాయలు సంఘం గ్రూపులో జమ చేయడం జరుగుతుందని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు తెలిపారు వెలుగు ఏపిఎం విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ప్రతినిధి బడుకొండ రమేష్ డి తాళ్లవలస సర్పంచి త్రిమూర్తులు కొండరాజుపేట సర్పంచ్ ప్రతినిధి బంగారు రెడ్డి ఇతర సచివాలయ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మూడు పంచాయతీల్లో నా భూమి, నాదేశం..

విశాలాంధ్ర-మెరకముడిదాం: అజాది కి అమృత్ ఉత్సవాలలో భాగంగా శు క్రవారం నాడు నా భూమి, నా దేశం, నేలతల్లికి వందన కార్యక్రమం మెరక ముడిదాం, జి మర్రివలస, సోమలిం గాపురం పంచాయతీల్లో గల పాఠశాల, కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శిలాఫలకాలు ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం పి డి ఓ రత్నం మాట్లాడుతూ అజాది కి అమృత్ కార్యక్రమం లో భాగంగా స్వాతంత్ర్య%శీ% వచ్చి 75 వసంతాలు పురస్కరించుకొని నా భూమి, నా దేశం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా శిలాఫలకం జాతికి అంకితం చేస్తూ, స్వాతంత్ర్య సమరయోధులుతో పాటు పలువురు త్యాగమూర్తులు పేర్లును స్మరించి వారి త్యాగనిరతిని దేశ భక్తిని విద్యార్థులుకు వివరించారు. అనంతరం కార్యక్రమంనకు సంబందించిన ప్రతిజ్ఞ ను చేయించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపిఓ ఎన్ పెదప్పలనాయుడు, సర్పంచ్ దేవదాసు, వై సీ పీ నాయకులు కె శివరామ కృష్ణప్రసాద్, ఎస్ కృష్ణ మూర్తి రాజు,హౌసింగ్ ఎఇ వెంకటరమణ, ఫారెస్ట్ అధికారులు, సోమలింగాపురం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాస రావు, విద్యార్థులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-పూసపాటిరేగ : పూసపాటిరేగ మండలం, చొడమ్మ అగ్రహారం గ్రామం లో, రైతులు సేంద్రియ వ్యవసాయంలో భాగంగా వరి కి ముందు నవధాన్యాలు వేసి రొట్టని దమ్ములో కలియదున్ని వరి నారు భీజామృతం తో నారుశుద్ధి చేసుకొని . ద్రవజీవామృతలు వేసుకుంటూ వరినారు చిగుర్లు తృంచి వరి లైన్ షోయింగ్ లో నాట్లు వేస్తున్నారు, దీనివలన గాలి వెలుతురు బాగా తగిలి దుబ్బు బాగా చేస్తూంది, పురుగులు తెగుళ్ళు నివారణ అయి దిగుబడి బాగా పెరుగుతుంది. ఏ.పీ.సి. ఎంన్.ఎఫ్ సిబ్బంది.ఐ.సి.అర్.పి పందిరపల్లి దయాకర్. ఏం.సి. ఏ. విక్రమ్.కమల రైతులు పలోగొన్నారు.

ఫాస్ట్ ఫుడ్ వద్దు -పోర్టిఫైడే ముద్దు : జెడ్పీ ఛైర్మన్

- అదే బియ్యంతో చేసిన వంటకాలు ప్రదర్శన
- మహిళల నుండి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పోర్టిఫైడ్ బియ్యాన్ని తయారు చేయడం పెద్ద ప్రక్రియ యని, అయినప్పటికీ మహిళలు, పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేసి ప్రజా పంపిణీ ద్వారా ఉచితంగా పోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తోందని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాస రావు తెలిపారు. ఈ బియ్యాన్ని ప్రజలంతా తప్పకుండా వినియోగించాలని అన్నారు. పౌర సరఫరాల ఆధ్వర్యం లో శుక్రవారం స్థానిక రెవిన్యూ హోం లో పోర్టిఫైడ్ బియ్యంతో చేసిన వంటకాల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన లో జిల్లా నలు మూలల నుండి 104 స్టాల్స్ లో మహిళలు పోర్టిఫైడ్ బియ్యంతో చేసిన పలు రకాల సాంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ముఖ్య అతిధి గా హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలు ప్రతి గ్రామం లోను నిర్వహించాలని, పోర్టిఫైడ్ బియ్యం పై ప్రజలందరికీ అవగాహన కలగాలని తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు అనారోగ్యమని, పోర్టిఫైడ్ బియ్యంతోనె ఆరోగ్యమని అవగాహన కలిగించాలన్నారు. ప్రజా పంపిణీ ద్వారా సరఫరా అవుతున్న బియ్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించి నప్పుడే ఈ బియ్యం పక్కదారి పట్టవని అన్నారు. వెనుక బడిన జిల్లా అయిన కారణంగా ఉచితమే అయినా పౌష్టికాహారం గా ఈ బియ్యం ఉపయోగపడతాయని తెలిపారు. ఇంచార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ పోర్టిఫైడ్ బియ్యంలోనే విటమిన్లు, ఖనిజాలు ఉంటాయని, ఈ బియ్యం వాడిన వారికీ బలం కోసం వేరే మందులు వాడనవసరం ఉండదని తెలిపారు. ప్రతి కేజీ బియ్యానికి ప్రభుత్వం రూ.50ల వరకు ఖర్చు చేస్తోందని, ఈ బియ్యాన్ని తక్కువగా చూడొద్దని, తప్పక వినియోగించాలన్నారు. ఈ బియ్యాన్ని ఎవ్వరు అమ్ముకోవద్దని హితవు పలికారు. నగర మేయర్ వి.విజయ లక్ష్మి మాట్లాడుతూ ఇదే బియ్యాన్ని పాలిష్ పెట్టి బయట అధిక ధరలకు అమ్ముతున్నారని, సన్న బియ్యం అని ఎక్కువ ధర పెట్టి బలంలేని బియ్యాన్ని తింటు న్నారని తెలుసు కోవాలన్నా రు. పాతకాలపు వంటకాలన్నీ ఈ రోజు ప్రదర్శన లో రుచి చూసామని, వీటి వలన ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి.సి.ఎం.ఎస్ ఛైర్పర్సన్ డా. భావన, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, ఎ.ఎం.సి ఛైర్పర్సన్ భార్గవి ప్రసంగించారు. డి.ఎస్.ఓ మధుసూదన్‌రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మీనా కుమారి, మెప్మ పిడి సుధాకర్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ ఉమా శంకర్,పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి అతిధుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. న్యాయనిర్ణేతలుగా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మీనా కుమారి, ఐ.సి.డి.ఎస్. పి.డి శాంతకుమారి, డి.ఆర్.డి.ఎ ఎ.పి.డి సావిత్రి, వ్యవసాయ శాఖ ఎ.డి అన్నపూర్ణ, తదితరులు వ్యవహరించారు.

భూములు రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తహశీల్దార్ డోల రాజేశ్వరరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలంలోని ఏ. వెలగవలస గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తహసిల్దార్ డోల రాజేశ్వరరావు శు క్రవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహ శీల్దార్ డోల రాజేశ్వరరావు మధ్యాహ్న భోజనం నిర్వాహ కులు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారము భోజనం వడ్డించాలని తెలిపారు. కార్యక్రమాన్ని పాఠ శాల ఉపాధ్యా యులు బాధ్యతాయుతంగా పర్యవేక్షిం చడము జరుగుతుంది. కార్యక్రమంలో రీ సర్వే డి టి అప్పయ్య, పంచాయతీ సెక్రెటరీ వేణు మరియు కృష్ణ మోహన్ గారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బొబ్బిలి మండలంలోని చిత్రకోట బొడ్డవలస గ్రామంలో వైయస్సా ర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా జరుగుతున్నటువంటి స్టోన్ ప్లాంటేషన్ కార్య క్రమం ను తహసిల్దార్ డోల రాజేశ్వరరావు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ డోల రాజేశ్వరరావు మాట్లాడుతూ ఏదైతే గ్రౌండ్ ట్రూతింగ్ చేసేటప్పుడు వచ్చిన కొలతల మేరకు తయారైన స్టోన్ మ్యాపు ఆధారంగా ఈ జగనన్న సర్వే స్టోన్స్ ను పాతించడం జరుగుతుందని, దీనివలన గ్రామంలో వివాదాలు సమసిపోతాయని, సరిహద్దు వివాదాలు ఉండబోవనియు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ ఆస్తులైన చెరువు లను, గెడ్డలను, కాలువలను, రహ దారులను గోర్జిలను ఈ సరిహద్దు సర్వే రాళ్ల సహాయంతో గుర్తించుటకు చాలా సులభం అవుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమం లో రీసర్వే డి టి అప్పయ్య, మండల డిప్యూటీ సర్వేయర్ సతీష్, ఆ గ్రామ విఆర్ఓ తిరుపతిరావు మరియు గ్రామ సర్వేయర్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు

పసుపు పళ్ళాలతో సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర-వేపాడ : పసుపు పళ్ళాలతో వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏపీసీఎన్ఎఫ్ మండల యాంకర్ పి నారాయణమ్మ రైతులకు వివరించారు. మండలంలోని సింగ రాయి గ్రామంలో గురువారం 10 ఎకరాల వరి సాగులో భాగంగా పసుపు పళ్ళాలు పెట్టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పసుపు పళ్ళాలు పెట్టించడం వల్ల వరిలో పచ్చదోమ, తెల్లదోమలను నివారించవచ్చన్నారు. అలాగే కషాయం తయారు చేసి పిచికారి చేయడం ద్వారా చీడ పీడలను నివారించకోవచ్చన్నారు. ఈ

మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంబంగి శంకుస్థాపన

విశాలాంధ్ర-బొబ్బిలి: పుర పాలక సంఘం 26,28,29 వార్డుల్లో 19.50లక్షల రూపా యల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు మరియు డ్రైనేజీలు నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లా డుతూ మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో బొబ్బిలి అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ప్రజలంతా 2024లో జరుగు ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, వైస్ ఛైర్మన్ గొలగాన రమాదేవి, పట్టణ జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు,తూముల భాస్కరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే సిఎం ధ్యేయం

జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
5,06,937 మందికి రూ.61.20 కోట్ల సున్నా వడ్డీ జమ

విశాలాంధ్ర-విజయనగరం: మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మహిళల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఇచ్చిన మాటను అక్షరాలా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జరిగిన సున్నా వడ్డీ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మహిళా సంఘాలకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో, తన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా మహిళలు, సామాన్య ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే మహిళలను రుణవిముక్తుల్ని చేస్తూ, వారికి ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పథకాన్ని అమలు చేయడమే కాకుండా, వారు చెల్లించిన వడ్డీని తిరిగి చెల్లిస్తూ, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని కూడా ప్రతిఏటా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ డబ్బుతో మహిళలు చిన్నచిన్న స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తున్నారని చెప్పారు. మహిళలకు ముఖ్యమంత్రిపై అపార నమ్మకం ఉందని, తీసుకున్న రుణాలను 98 శాతం మంది సక్రమంగా చెల్లిస్తూ, సున్నా వడ్డీ పొందుతున్నారని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికి మహిళలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

5,06,937 మందికి రూ.61.20 కోట్ల సున్నా వడ్డీ జమ

నవరత్నాలలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి, మహిళలకు నాలుగో విడత సున్నా వడ్డీ విడుదల చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శు క్రవారం జరిగిన కార్యక్రమంలో బటన్ నొక్కి, జిల్లాలోని 45,060 మహిళా సంఘాలకు చెందిన సుమారు 5,06,937 మందికి, డాక్టర్ వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద రూ.61.20 కోట్లను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వీరిలో గ్రామీణ ప్రాంత మహిళలు 4,30,291 మందికి రూ .49.72 కోట్లు, పట్టణ ప్రాంతాల్లోని మహిళలు 76,646 మందికి రూ.11.48 కోట్లు జమ చేశారు. దీంతో ఇప్పటి వరకు జిల్లాలోని పొదుపు మహిళల ఖాతాల్లో మొత్తం నాలుగు విడతలుగా కలిపి రూ.160.71 కోట్లు చెల్లించారు. జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్సీలు డాక్టర్ పి.సురేష్ బాబు, ఇందుకూరి రఘురాజు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, డిఆర్డిఎ పిడి ఎ.కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకర రావు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, వైఎస్సార్ క్రాంతి పథం అధికారులు, సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పాల్గొని, ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు.

వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర -నెల్లి మర్ల: వివేకానంద బోధనలు స్ఫూరి దాయకంగా నిలిచాయని రామ కృష్ణ మిషన్ కు చెందిన స్వసం వేద్యానంద అన్నారు. శుక్రవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు అనేది మార్కుల కోసం కాదని జ్ఞాన సంపద కోసమని గ్రహించాలన్నారు. నీలో వున్న అనంత శక్తిని వెలికితీయాలన్నారు. విద్య విలువలను నేర్పుతుం దని, కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ఐక్యూ ఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్వీ రమణారావు, పారా మెడికల్ డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎస్. ఆచార్యులు, సూకరాజు, నాగజోగయ్య, బెనర్జీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితునికి ఏడాది జైలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో క్రైమ్ నెం :180/19 సి సి 1/2020 కేసులో ముద్దయి బందాడ కుమార రాజును తెర్లాం గ్రామం లోని మెండి వీధికి చెందిన చంద్రశేఖరరావు (చిన్నపిల్లల డాక్టర్) ఇంట్లో 90,000రూపాయిలు నగదు ను దొంగలించిన కేసులో పి జే సి జే కం జే ఎఫ్ సి ఎం కోర్టు మెజిస్ట్రేట్ అయిన ఎం .సరోజినమ్మ ముద్దాయికి 1 సంవత్సరం జైలు శిక్ష మరియు 2000 రూపాయిలు ఫైన్ ను విధించడం జరిగింది. ఈ కేసు ను ఏ పి పి నరేష్ వాదించడం జరిగింది అని తెర్లాం ఎస్ ఐ రమేష్ నాయుడు విలెకరులతో తెలిపారు.

సత్య కళాశాల లో జాబ్ మేళా పూర్తి...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జిల్లా ఉపాధి కల్పన అధికారులు, ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా ను నిర్వహించటం జరిగింది. ఈ మేళా కు 110 మంది అభ్యర్థులు హాజరు కాగా 48 మంది ఎంపిక అయ్యారు. ఎం ఎస్ ఎన్ లెబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కి10 మంది, ఫ్లిప్ కార్ట్ కంపెనీ కి 12 మంది మరియు ఐ ఐ ఎఫ్ ఎల్ సమస్త ఫైనాన్స్ కి 26 మంది ఎంపికయ్యారు. ఈ ఎంపిక ప్రక్రియ జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. అరుణ మరియు ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ భాస్కర్ ఆధ్వర్యం లో జరిగాయి. ఈ కార్యక్రమం లో కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, కంపెనీస్ హెచ్ ఆర్ లు పాల్గొన్నారు.

గవర్నమెంట్ హైస్కూల్ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక

విశాలాంధ్ర-సీతంపేట: రాష్ట్రస్థాయి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ విద్యా బోధన, 100% రిజల్ట్ తో ఉత్తీర్ణత, ట్రిబుల్ ఐటీ కి విద్యార్థులు ఎంపిక కావడం వివిధ కాంపి టేషన్ పరీక్షల్లో అర్హత సాధించిన పాఠశాలలు రాష్ట్రస్థాయిలో 8 పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయగా, అందులో పార్వతీపురం మన్యం జిల్లాలో 4 రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక అవడం అందులో సీతంపేట గవర్నమెంట్ హై స్కూల్ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ జిఎం వలస, ఏపీ టీ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స్ బద్రగిరి మరియు కస్తూరిబా గాంధీ పాఠశాల వీరఘట్టం ఆగస్టు 15 అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు ఏ శ్రీనివాసరావు తెలిపారు. ఈ అవార్డు తమ స్కూల్ ఎంపిక కావడంపై సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ..

కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య..



విశాలాంధ్ర-కురుపాం: కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన స్థానిక మేజర్ పంచాయతీలో గల శివన్నపేట లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం శివన్నపేట గ్రామానికి చెందిన నెలిపురి. రమణ(45) అనారోగ్యంతో బాధపడుతూ కడుపు నొప్పి తాళలేక పురుగుల మందు తాగగా బంధువులు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం తరలించగా అక్కడ వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తప్పులు లేని ఓటరు జాబితాకు సహకరించాలి...

రాజకీయ పార్టీలు సమయస్ఫూర్తితో ఉండాలి : ఐటీడీఏ పీఓ.విష్ణుచరణ్

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించుటకు సహకరించాలని సాలూరు నియోజక వర్గ ఓటరు నమోదు అధికారి మరియు పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ కోరారు. ఓటరు నమోదు పునశ్చరణ కార్యకలాపాలపై సీతారామ కళ్యాణ మండపంలో శు క్రవారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఇంటింటికి ఓటరు ధృవీకరణ కార్యక్రమం జూలై 21 నుండి జరుగుతుందని తెలిపారు. 10 కంటే ఎక్కువ ఫారాలను బి.ఎల్.ఓకు సమర్పించకూడదని ఆయన అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు సమర్పించిన దరఖాస్తులు అన్నింటికీ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. డూప్లికేట్ ఎంట్రీలు, చనిపోయిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్ళిన ఓటర్ల వివరాలు పరిశీలన, ఓటర్ల జాబితాలో సవరణలు ఉంటే వాటిని గుర్తించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. చిరునామాను మార్చుకున్న ఓటర్ల వివరాలు, 10 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇళ్ల డోర్ నంబర్ అడ్రస్ వెరిఫికేషన్ చేస్తున్నారని చెప్పారు. ఇంటి నెంబర్లకు సంబంధించిన ఎంట్రీల సవరణ కోసం ఫారం-8 సేకరించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీ, సెక్స్ వర్కర్స్, థర్డ్ జెండర్, పిడబ్ల్యుడి, ప్రత్యేకించి బలహీన గిరిజన సమూహం, పివిటిజి, అట్టడుగు వర్గాల ఓటర్లను నమోదు చేయడానికి తీసుకున్న చర్యలను నిర్ధారించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆగస్టు 22 నుండి సెప్టెంబరు 29 వరకు ఓటరు కార్డుపై ఫోటో మిస్ మేచింగ్, క్లారిటీ లేకపోవడం, పోలింగ్ కేంద్రాల మార్పు వంటి అంశాలను పరిశీలించడం జరుగు తుందని ఆయన వివరించారు. అభ్యంతరాలు, క్లైమ్ లు డిసెంబరు 26 నాటి కి పరిష్కరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. తుది ఓటరు జాబితాను 2024 జనవరి 5వ తేదీన ప్రచురించడం జరుగుతుందని ఆయన వివరించారు. అక్టోబరు 17 నుండి నవంబరు 30 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అక్టోబరు 28,29 మరియు నవంబరు 18, 29 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. 2023 అక్టోబరు 1నాటికి, 2024 జనవరి 1 నాటికి అర్హత కలిగి నమోదు చేసుకోని అభ్యర్థులను నమోదు జరుగు తుందని చెప్పారు. బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ) ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని, బి.ఎల్.ఓతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు వెళ్ళుటకు రాజకీయ పార్టీలు అధీకృత వ్యక్తులకు సంబంధించిన పత్రాలు ఈ నెల 21 లోగా వివరించారు. ఇంటింటి ధృవీకరణలో భాగంగా 2708 ఫారం-6 లు, 756 ఫారం-7 లు, 12,070 ఫారం-8 లు స్వీకరించడం జరిగిందని ఆయన వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవల్ ఏజెంట్ల ద్వారా క్లెయిములు, అభ్యంతరాల జాబితాలను పొంది పరిశీలన చేయ వచ్చన్నారు.సమావేశంలో తహశీల్దార్ బాల మురళీ కృష్ణ, వైకాపా నాయకులు జరజాపు ఈశ్వరరావు, టిడిపి నాయకులు నిమ్మాది తిరుపతిరావు, కాంగ్రెస్ సిగడాపు బంగారయ్య, సిపిఐ సిద్ధ బత్తుల రామచంద్రరావు, బిజెపి గంట అప్పలనాయుడు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

14న మహిళలతో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-బెలగాం: నా నేల-నా దేశం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14వ తేదీన మహిళలతో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు. ఈ మేరకు శు క్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 14వ తేదీ ఉదయం 7 గంటలకు సెయింట్ పీటర్స్ పాఠశాల ఆవరణ నుండి ర్యాలీ ప్రారంభవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొంటారని ఆయన చెప్పారు. దేశ భక్తి పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తిగల మహిళలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రకృతి వ్యవసాయ వనరుల శిక్షణా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-మక్కువ: మండ లం మార్కొండపుట్టి పంచాయతీ బట్టివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల శిక్షణా కేంద్రం వీఏఏ సత్యవతి ప్రారం భించారు. సత్యవతి మాట్లాడుతూ నేటి కాలంలో రసాయనిక పురుగుమందులు ఎక్కువగా వాడటం వల్ల భూమికి చాలా నష్టం జరుగుతుందని, అలాగే మనకు కూడా అనారోగ్య సమస్యలు వస్తు న్నాయని అన్నారు. కావున ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేసి, ఆరోగ్యకరమైన పంటలు పండించి, పెట్టుబడులు తగ్గించి, అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. యూనిట్ ఇంచార్జి ఉర్లక నాగార్జున మాట్లాడుతూ ఈ ప్రకృతి వనరుల కేంద్రంలో అన్ని రకాల పంటల తెగుళ్ళు, పురుగుల నివారణకు, మరియు పెరుగు దలకు సంబంధించిన కషాయాలు, ద్రావణాలు, ఘన, ద్రవజీవా మృతాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఎం షాపు యజమాని కొండగొర్రి అప్పన్నదొర, రైతు శాస్త్రవేత్తలు గులివిందల అశోక్, సీదరపు రాంబాబు, జోగరావు, సుప్రియ, ఐసీఆర్పీలు కొండతా మర అప్పలరాజు, పాపారావు, వెంకటరావు రైతులు పాల్గొన్నారు.

వ్యాపార నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: మహిళా సంఘ సభ్యులు వ్యాపార నైపుణ్యాలు మెరుగుపరచుకొని ఎక్కువ లాభాలను ఆర్జించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లాస్థాయి కోనసీమ జిల్లా అమలాపురం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన వైఎస్ఆర్ సున్నా వడ్డీ నాలుగవ విడత కార్యక్రమానికి కలెక్టరు కార్యాలయం నుండి జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్, లబ్దిదారులు వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లాలో 20,223 పొదుపు సంఘాల్లో 2,34,256 లక్షల రుణఖాతాలకు 23.18 కోట్ల రూపా యల వైఎస్ఆర్ సున్నా వడ్డి చెక్కును లబ్దిదారులకు అందజేసారు. వైఎస్ఆర్ సున్నా వడ్డి కార్యక్రమాన్ని నాలుగవ సంవత్సరం కూడా కొనసాగిస్తూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో సకాలంలో చెల్లించిన అన్ని సంఘాలకు, ఈ సంవత్సరం తీసుకున్న కొత్త ఋణాలకు కూడా సున్నా వడ్డీకి రుణాలను డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పది లక్షల పొదుపు సంఘాలలోని రుణ ఖాతాలకు 1,353 కోట్ల రూపాయలను మీటనొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల లోనికి జమచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వారి వ్యాపారాభివృద్దికి ఉపయోగిం చుకోవాలని తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసుకొనే చిన్న తరహా వ్యాపారాలు మరింత లాభదాయకంగా, వడ్డీ భారం లేకుండా నడపడానికి, మెరుగైన జీవనం సాగించడానికి కూడా వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. పొదుపు సంఘాల సభ్యులను వారు చేస్తున్న వ్యాపారాలను గూర్చి అడిగి తెలుసుకొని, నూతన సాంకేతికతపై అవగాహన పెంచుకొని వినియోగించు కొనుట ద్వారా వ్యాపారాలలో పెట్టుబడులు తగ్గి, లాభాలు పెరుగుతాయని తెలిపారు. పొదుపు సంఘాల సభ్యులు వ్యాపారాలు నిర్వహించుకొనుటకు కావలసిన నైపుణ్యాల కొరకు జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ ద్వారా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పొదుపు సంఘాల ద్వారా రుణాలు తీసుకొని వ్యాపారాలు చేస్తున్న లక్ష్మీనారాయణపురం నకు చెందిన అల్లు రమాదేవి, కురుపాం మండలం పి.రేవిడి గ్రామానికి చెందిన ఆరిక శాంతకుమారి, వీరఘట్టం మండలం చిదిమి గ్రామానికి చెందిన పెరుమళ్ల సుజాత తమ వ్యాపారం నకు సంబంధించిన అనుభవాలను జిల్లా కలెక్టరుకు తెలియజేసారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని 20,223 పొదుపు సంఘాల్లో 2,34,256 రుణ ఖతాలకు మూడవ సంవత్సరం క్రింద రూ.23.18 కోట్లు నేరుగా బ్యాంకుల ద్వారా సంఘం అప్పు ఖాతాలకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం చెల్లించడం జరిగిందని, మొదటి విడత వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకంలో 16,695 పొదుపు సంఘాలలో 1,92,694 రుణ ఖాతాలకు 11.05 కోట్ల రుపాయలను, రెండవ విడతలో 18,868 పొదుపు సంఘాలలో 2,15,165 రుణ ఖాతాలకు 10.66 కోట్ల రుపాయలను, మూడవ విడతలో 20,223 పొదుపు సంఘాలలో 2,30,676 రుణఖాతాలకు 13.68 కోట్ల రూపాయలను మొత్తం నాలుగు విడతలలో జిల్లాకు 58.57 కోట్ల రూపాయలను ప్రభుత్వం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా అందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, వెలుగు ఎపిడి సత్యంనాయుడు, లబ్దిదారులు పాల్గొన్నారు.

నా భూమి నా దేశం నేల తల్లికి వందనం...

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో నా భూమి నా దేశం పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా శిలాఫలకాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అమరవీరుల సంస్మరణార్థం మొక్కలు నాటారు. ప్రతీ గ్రామంలో అమరవీరుల పేర్లు రాసిన శిలా ఫలకాల ఆవిష్కరణ, వారికి గుర్తు గా మొక్కలు నాటడం, పంచ ప్రాణ ప్రతిజ్ఞ లు చేయించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతాయి. ఈ కార్యక్రమం నకు హాజరు అయినా గౌరవ జడ్పిటిసి మామిడి వాసు నాయుడు గారు మరియు గౌర వైయస్సార్ సిపి నాయకులు మామిడి రంగు నాయుడు పంచా యతీ విస్తరణ అధికారి దేవకు మార్ ఉపాధి హామీ సిబ్బంది, , ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

PARVATHIPURAM MUNICIPALITY
e.PROCUREMENT TENDER NOTICE

S. No.	NIT No.	No. of works	Total Estimate Amount
1.	Tender No.05/2023-24 (APURMSP/ General Fund, SFC Grant and 15th FC Grant)	3 Works	Rs.28.00 Lakhs
	Total	3 Works	Rs.28.00 Lakhs

For further details visit : For all details visit site
www.apeprocurement.gov.in

Sd/- J. Rama Appalanaidu
Commissioner,
Parvathipuram Municipality

విద్య, ఆరోగ్యానికి వైసీపీ సర్కార్ పెద్దపీట

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజిమాల దేవి, ఇండేల లక్ష్మీ రెడ్డి

విశాలాంధ్ర-గరుగుబిల్లి/పార్వతీపురం: నాణ్యమైన విద్య, మంచి ఆరోగ్యం అందించేందుకు సమాన దృష్టితో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు గంజిమాల దేవి, ఇండేల లక్ష్మీ రెడ్డి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గరుగుబిల్లి మండలంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, చౌక ధరల డిపోలను సంయుక్తంగా కలసి తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నరుకుల నిల్వలను రిజిష్టర్ లలో నమోదును సరిచూసారు. జగనన్న గోరు ముద్ద పథకం మెనూను పరిశీలించారు. పాటశాల విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించి పాఠ్యాంశాల పరిజ్ఞానాన్ని, ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరీక్షించారు. జగనన్న గోరు ముద్ద పథకంలో వండిన వంటకాలు మెనూ ప్రకారం సక్రమంగా అందిస్తున్నదీ లేనిదీ ఆహార పదార్థాలను రుచి చూసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులలో పౌష్టికాహారం లోపం తలెత్తకుండా ఉండేలా బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుందన్నారు. ఏ రాష్ట్రంలో కూడా అమలుచేయని పథకాలను ప్రవేశపెట్టి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించిందన్నారు. ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చే దిశగా పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పథకాల అమలులో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్ది సమర్థవంతంగా లబ్ధిదారులకు అందించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అధికారులు ఉదాసీనత చూపకుండా పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పాఠశాలలో అమలు చేస్తున్న మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డా. బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలతో ముఖాముఖి నిర్వహించారు. అడిగిన ప్రశ్నలకు విద్యార్థినులు వెంటనే సరియైన సమాధానాలు చెప్పడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు జగనన్న విద్యాకానుకను ప్రవేశ పెట్టి విద్యార్థుల బంగారు భవితకు అన్ని విధాలా తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆహార కమీషన్ సభ్యులు పరిశీలించారు. పిహెచ్సిలో అందుబాటులో ఉన్న రక్త పరీక్షను ప్రశ్నించగా 39 రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, రక్తహీనత కలిగిన కేసులు ఏమైనా ఉన్నాయా అన్న విషయాలపై ఆరా తీశారు. ప్రసవాల అనంతరం ప్రధానమంత్రి వయా వందన యోజన పథకం అందజేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివ ప్రసాద్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి కేతిరెడ్డి విజయ గౌరీ, మధ్యాహ్న భోజన పథకం సహాయ సంచాలకులు పి. దామోదరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి ఎండి గయాజుద్దిన్, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్. క్రిష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. టీ. జగన్మోహన్ రావు, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ ఎం. దేవుళ్ళ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ ఎటిఓ బి. సురేష్ కుమార్, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కెఆర్ రాజు, జిల్లా ఆహార భద్రత అధికారి వై. రామారావు, ప్రధానోపాధ్యాయులు ఎస్-ఎల్ పాత్రుడు, ఎస్. సంధ్యారాణి, సిహెచ్ శ్రీనివాసరావు, ఎన్పిహెచ్ఓ జోగిబాబు, పిహెచ్సి వైద్యులు పిఎ ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రాష్ట్ర ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పి, ఫాయిల్, సేబర్ విభాగాల్లో ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక విజయనగరం విజ్జి స్టేడియంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరుగు 9వ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ కు ఉమ్మడి విజయనగరం జిల్లాకు సెలక్షన్ ట్రైన్స్ జరిగాయి. ఉమ్మడి విజయనగరం జిల్లాల నుండి సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు జరిగిన ఇప్పి, ఫాయిల్,సేబర్ విభాగాల్లో ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక చేసిన క్రీడాకారులందరూ ఈనెల 12, 13 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరుగు తొమ్మిదవ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్టిక్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారు. ఈ సందర్భంగా విజయనగరం స్పోర్ట్స్ సీఈవో బి రామ్ గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపికలు ప్రారంభోత్సవం చేశారు. క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ విజేతలుగా రావాలని, జాతీయస్థాయిలో పతకాలు జిల్లాకి తేవాలని, తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ క్రీడాకారులు ఉంటాయని తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ అసోసియేషన్ నుండి అబ్జర్వర్ గా కే. కావ్య మరియు న్యాయ నిర్ణయితగా కే.చిట్టిబాబులు వ్యవహరించారు ఈ సందర్భంగా విజయ నగరం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ వారు నిర్వహణ సహాయ సహకారాలు అందజేశారు.

ఆన్‌లైన్లో పంటలు నమోదు చేయండి

సబ్ డివిజన్ వ్యవసాయాధికారి ఎల్.విజయ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : గ్రామాల్లో వేసిన ప్రతి సర్వే నెంబర్లలోని సాగు చేస్తున్న పంటల వివరాలు ఆన్లైన్లో అప్ లోడ్ చేయాలని వ్యవసాయ శాఖ కొత్తవలస సబ్ డివిజన్ సహాయ సంచాలకులు ఎల్.విజయ పిలుపునిచ్చారు. మండలంలోని సంతగయిరమ్మపేట గ్రామంలో వరి పంట క్రాప్ నమోదును సహాయ సంచాలకులు విజయ, ఏవో కె. రవీంద్రతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగు చేస్తున్న పంటల వివరాలు నమోదు చేసుకోవడం వలన మద్దతు ధర, ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టపోయి నట్టయితే..ఆ పంటకు బీమా పరిహారం లభిస్తుందన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు ఆర్బీకేలకు వెళ్లి తన ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, పట్టా పాసుబుక్ వంటి వివరాలు వ్యవసాయ అసిస్టెంట్ తో వేసిన పంటను ఆన్లైన్లో అప్ లోడ్ చేయించుకోవాలని కోరారు. జియోఫెన్సింగ్ ద్వారా క్రాప్ చేయబడుతుంది కావునా ప్రతి రైతు పొలానికి వెళ్లి వేసిన పంటతో ఫోటో ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఏడీఏ ఎల్.విజయ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో రవీంద్ర, వ్యవసాయ అసిస్టెంట్ ఎల్.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాలం రాజుపేట లో అజాధిక అమృత్ మహోత్సవం

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని కాలం రాజుపేట గ్రామంలో శుక్రవారం అజాధిక అమృత్ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు మొక్కలనాటారు. అనంతరం అందరూ ప్రతిజ్ఞ చేశారు కార్యక్రమంలో ఏపీవో సిహెచ్ రామారావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పరిశీలించిన పీవో కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట : ఆగస్టు 15 న ఐటిడిఏ ఎన్టీఆర్ గ్రీన్ఫీల్డ్ స్టేడియంలో జరగనున్నస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఐటిడిఏ పీవో కల్పనకుమారి అన్నారు. శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ స్టేడియాన్ని సంబంధిత అధికారులతో పరిశీలించి, ఏర్పాట్లపై సమీక్షించారు. వేడుకలకు హాజరయ్యే విద్యార్థులు, ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఓ రోసిరెడ్డి, ఈఈ సింహాచలం, డిడి శ్రీనివాసరావు, ఎంపీడీవో కే సత్యం, తాసిల్దార్ నరసింహమూర్తి, ఉప విద్య శాఖ అధికారి లిల్లిరాణి, ఐటిడిఏ పరిధిలోగల సెక్టోరల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి అరుణను సత్కరించిన జనసైనికులు

విశాలాంధ్ర-గజపతినగరం: మాజీ మంత్రి పడాల అరుణను జనసైనికులు సత్కరించారు ఇటీవల జనసేన పార్టీలో చేరిన సందర్భంగా గజపతినగరం పంచాయతీ వార్డు సభ్యులు జనసైనికుడు కలిగి పండు ఆధ్వర్యంలో జనసైనికులు శుక్రవారం పడాల అరుణ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు ఈ కార్యక్రమంలో జనసైనికులు సామి రెడ్డి లక్ష్మణ్ చరణ్ సురేష్ ధనంజయ్ పైల మహేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 వేడుకలకు మైదానాన్ని పరిశీలించిన జిల్లాఅధికారులు

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా ఏర్పడిన తరువాత రెండోసారి జరగనున్న 77వస్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబందించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంను జాయింట్ కలెక్టర్ గోవిందరావు,పార్వతీపురం ఆర్డీఓ కె.హేమలతలు శుక్రవారం సందర్శించారు. ఏర్పాట్లపై వారు చర్చించారు. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ తదితర శాఖల అధికారులతోపాటు డి.ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.

వాసవిమాతకు సారె పెట్టిన ఆర్యవైశ్య మహిళలు

విశాలాంధ్ర-జామి : మండల కేంద్రమైన జామిలో కొలువైఉన్న శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారికి అధిక శ్రావణమాసం ఆఖరి శుక్రవారం పురస్కరించుకుని ఆర్యవైశ్యసంఘ మహిళలు అమ్మవారికి చీర, పసుపు కుంకుమ, పూలు పండ్లు, పలురకాల స్వీట్లు తో అమ్మవారికి సారె పెట్టారు.ఈసంధర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలిత సహస్ర పారాయణం చేసారు. ఈకార్యక్రమంలో వాకచర్ల చంద్రావతి, కాపుగంటి వరలక్ష్మీ,పసుమర్తి సుశీల,కె.దేవి,కె.జయ,వి.దేవి తదితరులు పాల్గొన్నారు.

అత్యంత నాణ్యతతో 'ఎన్టీఆర్ అన్న క్యాంటీన్' భోజనాలు

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట తమ సొంతనిధులతో నిర్వహిస్తున్న 'ఎన్టీ ఆర్ అన్న క్యాంటీన్' భోజనాలు అత్యంత నాణ్యతతో ఉన్నాయని, పేదలు, శ్రామికులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. శృంగవరపుకోట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రివర్యులు స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు గారి జ్ఞాపకార్థం, శ్రీమతి కోళ్ల పైడితల్లి అమ్మ ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు శుక్రవారం మధ్యాహ్నం వచ్చిన వారందరికీ 9వ రోజు పేదలకు ఉచితంగా భోజనం వడ్డించారు. ఈ మేరకు ఆమె పేద ప్రజలను పలకరించి, వారి కష్టసుఖాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్. నాయుడు, ఉపాధ్యక్షులు సరిపల్లి రామకృష్ణ, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ రమణాజీ, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఐటీడీపి నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), వెలమ కార్పోరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ గవర సాధికార సమితి సభ్యులు శిలపరశెట్టి అయ్యప్ప శేఖర్, యువత ఎస్.టి.ఆర్, పెదగాడ రాజు, పండు, బడిగంట రవీంద్ర, హైటెక్ సురేష్, గనివాడ బంగారునాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారానికై అబద్ధాల ప్రచారం : ఎమ్మెల్యే అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గజపతినగరం: రాష్ట్రంలో అధికారం కోసం చంద్రబాబు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని గజపతి నగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య ఆరోపించారు శుక్రవారం గజపతినగరంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ హయాంలో ప్రాజెక్టుల నిర్మాణాలు ఎక్కువగా జరిగాయన్నారు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అబద్ధాలు ప్రచారంతో పాటు అరాచకాలు సృష్టించడం తగదన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు జడ్పిటిసి గార తవుడు పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు పార్టీ నాయకులు బెల్లాన త్రినాధ రావు ప్రభుజి తదితరులు పాల్గొన్నారు.

కె.పెద్దవలసలో పాఠశాల లేక పిల్లల అవస్థలు

విశాలాంధ్ర-మక్కువ: మండలం మార్కొండ పుట్టి పంచాయతీ కే పెద్దవలస గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల అంగన్వాడి కేంద్రం లేకపోవడంతో అక్కడ నివసిస్తున్న వారి పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన మండల నాయకులు గేదెల రిషి వర్ధన్ శుక్రవారం ఆ గ్రామంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమాలతో పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేస్తున్నాము అని చెప్పుకుంటూ తిరుగుతున్నారు కానీ ఈ గ్రామంలో 52 మంది పిల్లలు ముగ్గురు ఉపాధ్యాయులు కనీసం పాఠశాల లేక చెట్ల కింద పాఠాలు చెప్తున్నారు అంటే మన రాష్ట్రం ఎంత అధ్వాసమైన పరిస్థితుల్లో ఉందో అర్థమవుతుందని అన్నారు పాఠశాల నిర్మాణానికి పునాదులు తీసినప్పటికీ పనులు ఏమాత్రం జరగడంలేదని అక్కడ పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులు మరియు అక్కడ నివసిస్తున్న ప్రజలు వాపోతున్నారు అయినా మీ కంటికి కనబడడం లేదా అని ఆయన ప్రశ్నించారు ఒక డిప్యూటీ సీఎం మరియు గిరిజన శాఖ మంత్రి అయినటువంటి పీడిక రాజన్న దొర పంచాయితీ అయి ఉండి కూడా ఈ గ్రామంలో కనీసం పాఠశాల లేకపోవడం దురదృష్టకరమని ఎద్దేవా చేశారు నాయకులు తక్షణమే స్పందించి ఈ గ్రామానికి పాఠశాల మరియు అంగన్వాడి నిర్మాణం చేపట్టాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు

రైతులు ఈ క్రాప్ పంట తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ పంట నమోదు చేసుకోవాలని గజపతినగరం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు సూచించారు శుక్రవారం గజపతినగరం రైతు భరోసా కేంద్రం రెండు లో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు అనంతరం ఆర్బికేల ద్వారా విత్తనాల పంపిణీ ఎరువుల పంపిణీ మరియు కౌ అండ్ క్లాఫ్ వాక్సినేషన్ మొదలైన కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయని రానున్న రోజుల్లో కూడా ఇలాగే పని కొనసాగించాలని సూచించారు అనంతరం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే మహారాజన్ మాట్లాడుతూ ఈక్రాప్ పంట నమోదు గూర్చి వివరించారు పంట నమోదు తప్పనిసరిగా అందరూ రైతులు చేయాలని అన్నారు ఏ ఒక్కరు మిస్ అవ్వకూడదు అన్నారు సెప్టెంబర్ 15 నాటికి ఈక్రాప్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు అర్హత ఉన్న కౌలు రైతులకు కౌ లు కార్డులను ఇప్పించమని తెలియజేశారు అగ్రికల్చర్ అసిస్టెంట్లకు పంట కోత ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ధనలక్ష్మి మండల రెవెన్యూ అధికారి అరుణ కుమారి వెటర్నరీ డాక్టర్లు వెంకటరమణ శశిభూషణ్ ఎంపీడీవో కార్యాలయ ఏవో సుదర్శన్ మరియు మండలంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లు వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు. 24అధికారులు వెంటనే స్పందించకపోతే త్వరలో కలెక్టర్ ఆఫీస్ ని ముట్టడిస్తామని చెప్పారు.

సున్నా వడ్డీ పథకం ద్వారా వ్యాపారాభివృద్ధికి దోహదం

మహిళా సంఘం సభ్యులు

విశాలాంధ్ర-పార్వతీపురం: .కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది వ్యాపారాలు చేస్తున్న లబ్దిదారులు తమ అనుభవాలను తెలియజేసారు. వీరఘట్టం మండలం చిదిమి గ్రామానికి చెందిన సాయీశ్వరి మహిళా సంఘం సభ్యురాలు పెరుమాళ్ల సుజాత తాను స్త్రీ నిధి నుండి యాభై వేల రూపాయలు, బ్యాంకు లింకేజీ లక్ష రుపాయలు, కేంద్ర ప్రభుత్వ పథకం నుండి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం తీసుకొని మొత్తం డబ్బులతో జెరాక్స్, ఫోటో స్టూడియో పెట్టుకొన్నట్లు తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలకు సకాలంలో వడ్డీలు చెల్లించడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సున్నా వడ్డీ పథకం తమ వ్యాపారాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని ఆనందం వ్యక్తంచేసారు. కురుపాం మండలం పి.రేవిడి గ్రామం శ్రీ మణికంఠ మహిళా సంఘ సభ్యురాలు ఆరిక శాంతకుమారి తాను సంఘం నుండి డబ్బై అయిదు వేల రుణం తీసుకున్నానని, జెరాక్స్ షాపు ఏర్పాటుచేసుకొన్నానని, సకాలంలో తమ సంఘం రుణాలకు వడ్డీ చెల్లించడం ద్వారా చెల్లించిన వడ్డీ డబ్బులు సున్నా వడ్డీ పథకం ద్వారా తిరిగి పొందామని తెలిపారు. తనకు పదమూడు వేల అయిదు వందల రుపాయలు వడ్డీ మాఫీగా అందుతున్నాయని ఆనందం వ్యక్తంచేసారు. పార్వతీపురం మండలం, లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన అల్లు రమాదేవి మాట్లాడుతూ తాను సకాలంలో రుణాలు చెల్లించడం ద్వారా ప్రస్తుత సంవత్సరం లో లక్షాయాభై వేల రుపాయలు రుణం పొంది నాటుకోళ్ల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. నాటు కోళ్ల అమ్మకం ద్వారా నెలకు సుమారు అయిదు వేల రూపాయలు సంపాదిస్తున్నానని, రుణం, వడ్డీ సకాలంలో చెల్లించడం ద్వారా పదివేల రుపాయలు వైఎస్ఆర్ సున్నా వడ్డీ పొందినట్లు తెలిపారు.

గురుకుల పాఠశాల స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ కి ఘన వీడ్కోలు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని తాటిపూడి కాలనీ వద్ద గల గురుకుల బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వర్తించిన రాజేంద్రప్రసాద్ బదిలీ కావడంతో ఆయనను గురుకుల పాఠశాల, కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించి శుక్రవారం వీడ్కోలు పలికారు. అదేవిధంగా ఇప్పటికే పాఠశాల నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన సుభాషిని పుష్పగుచ్ఛం అందించారు. కాగా ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన రాజేంద్రప్రసాద్ నర్సీపట్నం గురు కులానికి బదిలీపై వెళ్తున్నారు.

పార్టీలో చేరికలు ప్రోత్సహించండి

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశస్వి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జనసేన పార్టీ జనం కోసం పోరాటం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి అన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్ తో ఆమె మాట్లాడుతూ జన సైనికులు, వీరమహిళలు, జనసేన పార్టీ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేసి ప్రజలకు అండగా ఉండాలన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా వారి వెంట నిలబడి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో విరివిగా పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని అవి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసి జనసేన ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్న విషయాన్ని ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. అలాగే జనసేనాని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి పార్టీలోకి చేరికలను ప్రోత్సహించాలన్నారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా జనసేన ని ముఖ్యమంత్రిని చేసే విధంగా ప్రతి జన సైనికులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించారు. వాటి పట్ల వ్యవహరించాల్సిన తీరుపై దిశా నిర్దేశం చేశారు.

రైతులకు ఆయిల్ పామ్ పంటలపై అవగాహన కల్పించాలి

ఎంపీపీ పీరు బండి హైమావతి

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలమునకు ఆయిల్ ఫామ్ మంజూరైనందున రైతులకు ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన కల్పించాలని గంట్యాడ ఎంపీపీ పీరు బండి హైమావతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రంది రామనాయుడు అధ్యక్షతన జరిగిన వ్యవసాయ సలహా మండలిసమావేశానికిఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయితీపై వ్యక్తిగత పనిముట్లు ఇవ్వాలని వరి పంటలకు వచ్చే తెగుళ్ళ పై రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు అవగాహన కల్పించాలని కొత్త వరి వంగడాలను రైతులకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని అన్నారు చిరుధాన్యాలకు ప్రభుత్వము ఎక్కువగా గిట్టుబాటు ధర ఇస్తున్నందున రైతులందరికీ చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు పశువులు మరియు గొర్రెలకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించడం మరియు వాటన్నిటికీ వ్యాక్సిన్లు వేయాలనిసూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ జడ్పిటిసి సభ్యులు వర్రి నరసింహమూర్తి మండల వ్యవసాయ అధికారిశ్యాం కుమార్ పశు వైద్యాధికారి సత్యనారాయణ ఉద్యానవన శాఖ అధికారి అనిత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలకు ముగింపు పలకాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అనాదిగా దేశంలో బాల్య వివాహాలు కొనసాగు తున్నాయని ఇకనైనా వాటికి ముగింపు పలకాలని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ (ఎస్బీసీసీ) జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని కొండవెలగాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనత, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, కెరీర్ గైడెన్స్ ఈదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకరు బాల్యంలో బాగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. బాల్య వివాహాల వల్ల పేదరిక విషవలయంలో చిక్కుకొంటున్నారని, అనారో గ్యాలతో మరణాలు సంభవిస్తున్నాయని వివరించారు ఈ సందర్భంగా -నా బాల్యం చదువు కోసం.. పెళ్లి కోసం కాదు-అనే గోడపత్రికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్.ఎం.కెవిఎన్ లక్ష్మి , ఇతర ఉపాధ్యాయులు ఎం. కిషోర్, పీవీ రమణ, పి.శ్రీను పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని చైర్ పర్సన్ బంగారు సరోజిని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సున్నా వడ్డీ లాంచింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం నగరపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వీక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల పేరిటే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మహిళ సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో పాలన సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కమిషనర్ బాలాజీ ప్రసాద్, సిఎంఎం డి గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.

19నుండి కొత్తవలసలో 'అన్న క్యాంటీన్'

సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈనెల 19వ తేదీ నుంచి కొత్తవలస టౌన్లో నిహారిక ఆసుపత్రి సమీపంలో ఉన్న పాత టీడీపీ కార్యాలయం వద్ద పక్కన 'ఎన్టీఆర్ అన్న క్యాంటీన్' ప్రారంభిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత గొంప క్రిష్ణ తెలిపారు. ఎస్.కోటలోని గొంప స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్.కోటలోనే భోజనాలు తయారు చేసి కొత్తవలసకు మినీ వ్యాన్ ద్వారా తరలించనున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12గంటల నుండి 1.00 గంట వరకు 300మంది పేదలకు భోజనాలు వడ్డించనున్నామన్నారు. ఇక ఇటీవల పుణ్యగిరి కళాశాల వద్ద 'గొంప విద్యా సంకల్ప పరీక్ష' ఫలితాలు ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనున్నామని తెలియజేసారు. పరీక్షను ఏపీపీఎస్సీ పరీక్షల వలనే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, పరీక్షల్లో పాల్గొనే వారికి పరీక్షల ఓఎంఆర్ షీట్, కీ వంటివి ఆన్లైన్లో ఉంచుతామని, కావలసిన విద్యార్థులు వాటిని తీసుకుని చూసుకోవచ్చని గొంప క్రిష్ణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు గొరపల్లి రాము, లగుడు రవికుమార్, రాయవరపు చంద్రశేఖర్, రెడ్డి పైడిబాబు, జుత్తాడ రామసత్యం, ఎం.మంగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

విశాలాంధ్ర-సీతంపేట: ఆజాదీక అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని సీతంపేట మండలంలోని పాతపనుకువలస, కిరప, పెద్దూరు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా దేశభక్తిని పెంపొందించడం, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అదే విధంగా ప్రతీ గ్రామంలో ఒక శిలాఫలకం, 75 మొక్కలను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సత్యం, ఉపాధిహామీ ఏపీవోలు, సాగర్, బాబురావు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్చకునిపై దాడి బాధాకరం...

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: అర్చకుని పై దాడి చేసి పవిత్రమైన యగ్నోపవీతము తెంచడం బాధాకరమని, అటువంటి చర్యకు పాల్పడిన కోడె యుగంధర్ పై చర్యలు తీసుకోవాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకాల సన్యాసిరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా, భీమవరంలోని పంచారామక్షేత్రం సోమేశ్వర జనార్ధనస్వామి ఆలయంలో పట్టణానికి చెందిన అర్చకుడు పంద్రంకి పవన్ శర్మ మంగళవారం సోమేశ్వరస్వామివారి ఆలయానికి వెళ్ళారనిస్వామిని దర్శించుకునే సమయంలో దేవస్థానం పాలకమండలి చైర్ పర్సన్ విజయలక్ష్మి భర్త కోడె యుగంధర్ అడ్డుగా ఉండటంతో ఆయన్ను స్వామి పక్కకు తప్పుకోండి అన్నారనిదీనితో ఆగ్రహానికి గురైన యుగంధర్ దాడిచేసి,అవమానంగా మాట్లాడి,పవిత్రమైన యగ్నోపవీతాన్ని తెంచడం ఎంతవరకు సమంజసమన్నారు.శ్రౌత,స్మార్త,నిత్య కర్మానుస్టార యోగ్యతా ఫలసిధ్యర్థం అని లోక కళ్యాణం కోసం వేసుకున్న యగ్నోపవీతాన్ని తెంచడం,దాడి చేయడం బాధాకరమని అటువంటి వారిపై తమ చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రతీ రైతు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణి తేజ

విశాలాంధ్ర-వెంరకముడిదాం: మండలం లో గల 29 పంచాయతీలకు చెందిన రైతులు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణి తేజ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో మండల వ్యవసాయ సలహా సమావేశం మండల అగ్రికల్చర్ అడ్వయిజర్ కమిటీ చైర్మన్ పప్పల కృష్ణ మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్ తేజ మాట్లాడుతూ పంట నమోదును జియో కో ఆర్డినేట్స్ ఉపయోగించి చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువు లు రైతులకు సకాలంలో అందుబాటులో సిబ్బంది ఉంచాలన్నారు.అనంతరం రైతు భరోసా కేంద్రాల్లో జరుగుతున్న వ్యవసాయ కార్యక్రమాలు గురించి విఏఏ, వి హెచ్ ఏ, ఎంపిఇఓ లుతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి టి హరిబాబు, మండల వైసీపీ నాయకులు వేణుగోపాల్ రావు, వెంకటరమణ రాజు వెంకటరావు, డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తెర్లాంలో ఆల్బెండ్జోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: జాతీయ నులుపురుగుల నివారణా కార్యక్రమం లో భాగంగా తెర్లాం మండలంలో గురువారం తెర్లాం జెడ్పీహెచ్ స్కూల్ యందు మండల అభివృద్ధి అధికారి ఎస్ .రామకృష్ణ మరియు స్థానిక పీహెచ్ సీ డాక్టర్ ఆర్.శ్రీనివాసురివు సమక్షంలో కృసన్నాయరీ ఆల్బెండ్జోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 1బి19 సంవత్సరం వయసు గల అందరూ విద్యార్థులకు ఈ మాత్రల పంపిణీ ఆరోగ్య మరియు విద్యా శాఖ ల సమన్వయంతో జరుగుతుందిఈ మాత్రలను ప్రతీ సంవత్సరం పంపిణీ చేయడం ద్వారా విద్యార్థుల లో నులిపురుగులు నివారణ జరిగి , ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందుతారని, అందువలన విద్యార్థులు అందరూ ఈ మాత్రలను తప్పక మ్రింగాలని ఎంపిడివో మరియు డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ జే.తిర్నాధరావు , హై స్కూల్ హెచ్ ఎమ్ ఎన్. రమేష్ , ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ జెండాలు బహూకరణ

విశాలాంధ్ర-పార్వతీపురం : ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రచారం చేస్తూ పట్టణంలో ప్రముఖులకు పార్వతీపురం టౌన్ సర్కిల్ తపాలా శాఖ సిబ్బంది జాతీయ జెండాలను బహుకరించారు. కలెక్టరు కార్యాల యంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ కు జాతీయ జెండాను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంటు ప్రిన్స్ కుమార్ సిద్దార్థ, సిబ్బంది దినేష్ పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య ఉనికికే విరుద్ధం

విశాలాంధ్ర-రేగిడి: పుంగనూరు ఘటనలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య ఉనికికే విరుద్ధమని రేగిడి మండలం మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణ నాయుడు ధ్వజమెత్తారు ప్రజాక్షేత్రంలో చంద్రబాబు నాయుడు సంధించే ప్రశ్నలకు వైసిపి సమాధానం చెప్పలేక, చంద్రబాబు రోడ్డు షోలుకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక తప్పుడు కేసులు బనయించడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు.

నా భూమి నా దేశం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నాభూమి మా దేశం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే అలజంగి. జోగారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రామ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నా భూమి నా దేశం కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగారావు ముఖ్యఅతిథిగా హాజరైశిలాఫలక ఆవిష్కరణ చేసి,వసుధకు వందనం,వీరులకు వందనం పంచప్రాణ ప్రతిజ్ఞ, దీపారాధన లాంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ గున్నేశ్, పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ రవికుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణరావు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సిబ్బంది, వార్డు సెక్రటరీలు పాల్గొన్నారు.

సచివాలయం,రైతు భరోసా కేంద్రం నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్రఅభివృద్ధి ,సంక్షేమం, సాధ్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎమ్. బూర్జవలస గ్రామంలో 40లక్షల రూపాయల వ్యయంతో గ్రామ సచివాలయం, 21లక్షల రూపాయల వ్యయంతో రైతు భరోసా కేంద్రం,నూతనంగా నిర్మించిన భవనాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు,వైస్ ఎంపీపీ అరసాడ శంకర్రావు, ఎంపీటీసీ గుణుపురు దేవి,వైసీపీ నాయకులు గుణుపురు శ్రీను,యడ్ల అప్పారావు,ఎంపీడీఓ రవికుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ మజ్జి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ప్రేమించడం, ప్రకృతిని పరిరక్షించడం యువత అలవర్చుకోవాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేశవరావు



విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా 'మేరా మాటి- మేరా దేశ్' కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ కేశవరావు మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించడం, ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్క యువత అలవర్చుకోవలసిన ముఖ్య లక్షణం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో జామ, నేరేడు, టేకు మొక్కలను నాటినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ కుమారి బి.సంధ్యారాణి తెలిపారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిహెచ్.శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ రఘురాజు



విశాలాంధ్ర-శృంగవరపుకోట : బొడ్డవర సచివాలయంలో సురక్ష పథకం కింద మంజూరైన 70 రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నప్పటికీ తెలిసిన వెంటనే పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఏ ఇంటిని సందర్శించినా జగనన్న పాలనను ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రతిపక్షాలకు విమర్శించేందుకు అవకాశం లేకనే నిత్యం ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాన్ని చేపడుతున్నాయని ఎద్దేవాచేశారు. మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ఎంపీపీ సుధారాజు, సర్పంచ్ దేవాపురపు మీనా, వైసీపీ నాయకులు మురళీరాజు, దేముడు, కేత వీరన్న, సత్యనారాయణ, చల్లారాము, వల్లబరావు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రైతులకు ఆర్టికల్చర్స్ జీడి మొక్కల పంపిణీ

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో చెముడు గ్రామపంచాయతీలో ప్రకృతి వనరులు ఆర్టికల్చర్స్ జీడి మొక్కలు 1100 మొక్కలు చెముడు బురద గడ్డ వలస లింగడవలస పాలకవలస రైతులకు జీడిమొక్కలు పంపిణీ చెముడు గ్రామపంచాయతీలో చేముడు సర్పంచ్ బొంగు రాజేశ్వరమ్మ వైఎస్ఆర్సిపి నాయకులు బొంగు భీమలింగేశ్వర రావు జీడి మొక్కల పంపిణీ చేశారు.

మహిళలు, పిల్లల నేరాలపై సత్వర న్యాయం అందించేందుకు ప్రత్యేకశ్రద్ధ

ఇద్దరు పిల్లల లైంగిక దాడిలో 20ఏళ్లు జైలుశిక్ష తీర్పు

సారాంశాన్ని తెలిపిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు మేరకు కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విదానంలో బాగంగా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలకు సంబంధించి సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్, దిశ డి. ఎస్పీ హర్షితతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసులను డి.ఎస్పీ స్థాయి అధికారులకు-5, సిఐస్థాయి అధికారులకు-5, ఎస్ఐ స్థాయి అధికారులకు-10 కేసులచొప్పున ఇచ్చి తక్కువ సమయంలో ట్రయిల్ నిర్వహించేల, సత్వరన్యాయం కోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు. మన్యం జిల్లాలో క్రైమ్ నెంబర్లు 185/2022, 186/2022 లలో కేసులలో ముద్దాయి అయిన రొంపల్లి రామకృష్ణ తండ్రి లేటు సత్యనారాయణ కేసులను అప్పటి పార్వతీపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారి ఏ. సుబాష్, ట్రయల్ పర్యవేక్షణ అధికారి ఎస్ ఆర్ హర్షిత(దిశ సెల్,డిఎస్పీ)కృషితో, పోక్సో పిపీ మావూరి.శంకరరావు పిర్యాదుదారులు తరుపున వాదించగా ముద్దాయిమీద నేరం రుజువు కాబడినట్లు విజయనగరం పోక్సో కోర్టు తీర్పును జిల్లాజడ్జి షేక్ సికిందర్ భాషా వెల్లడించారని తెలిపారు.ఒక్కోక్క కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు కఠిన కారాగార జైలుశిక్ష, 10వేలు జరిమానావిదించారన్నారు. రెండు కేసులలో ముద్దాయి ఒకడే అయిన, బాధితులు మాత్రం ఇద్దరుకనుక,ఒక్కొక్క బాదితురాలకి 4 లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఆదేశాలు జారీచేశారని తెలిపారు.అప్పట్లో నమోదయిన కేసు వివరాలను కూడా ఎస్పీ విలేకరులకు తెలియజేసారు. 14 జూలై 2022న రాత్రి 8గంటలకు కొత్తవలసలోని నందమూరి కోలనికి చెందిన బాధితురాలు-1, పార్వతీపురం పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేసిందన్నారు. తాను కొత్తవలసలోని ఐజీఎం స్కూల్లో 4వ తరగతి చదువుతున్నట్లు, ఆమె చిన్నతనంలోనే ఆమెతల్లి ఆమెను విడిచిపెట్టి, ఎక్కడికో వెళ్లిపోయిందని,అప్పటి నుండి ఆమె తన తండ్రి వద్దనే ఉంటుందన్నారు. ఆమె తండ్రి రొంపల్లి రామకృష్ణ ఐరన్ షాపులో పనిచేస్తూ ఉంటాడని తెలియజేసిందన్నారు. 2022 వేసవిలో ఆమె తన ఇంట్లో నిద్రిస్తున్నప్పుడు, సుమారు మధ్యాహ్నం 12 గం సమయంలో సొంత కూతురయిన తనపై లైంగిక దాడి చేసినాడని, అయితే తనతల్లి కూడా లేదని, ఆమెను చూసుకునే వ్యక్తి తానేనని ఎవరికీ చెప్పవద్దని తండ్రి బెదిరించసాగాడని తెలిపారు.అందువలన సదరు విషయం భయంతో ఎవరికి చెప్పలేదని, వారంరోజులు తరువాత ఆమె పుట్టినరోజు సందర్భంగా ఆరోజు ఆమె తండ్రి కేక్ తీసుకురాగా, ఆమెతన స్నేహితురాలును (బాధితురాలు-2) వారి ఇంటికి తీసుకువెళ్లింది. మరుసటి రోజు ఆమె స్నేహితురాలు (బాధితురాలు-2) తన సోదరితో కలిసి వారి ఇంటికి వచ్చి కాసేపు ఆడుకున్న తరువాత సుమారు 1.00 గంట సమయంలో వారు పక్కపక్కనే నిద్రిస్తుండగా, ఆమెతండ్రి వారి వద్దకు వచ్చి బాధితురాలు-2 పై కూడా లైంగిక దాడికి పాల్పడ్డాడని తెలిపారు.ఇదే విషయాన్ని ఆమె స్నేహితురాలు బాధితురాలు-2 తన తండ్రిని ప్రశ్నించగా, ఎవరికీ చెప్పవద్దని, అలా చేస్తే కొడతానని బెదిరించాడని తెలిపారు. అందుకు ఆమె ప్రతిఘటించగా, ఆమెను కొట్టినాడని,అంతట భాదితురాళ్ళపై జరిగిన దుశ్చర్యలకు పాల్పడిన ముద్దాయి అయిన రొంపల్లి రామకృష్ణపై చర్యలు తీసుకోవాలని బాధిత బాలికలు ఇచ్చిన ఫిర్యాదులపై పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసారన్నారు. మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న నేరాలు అరికట్టడానికి చట్టపరమైన చర్యలు తీసు కోవడానికి పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కేసువిచారణలో ప్రత్యేక చొరవ చూపిన పోలీస్ సిబ్బంది వెంకట రమణ, అప్పలరాజు,సహి,హరికృష్ణ, రాధలను జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ , అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్,దిశ డి.ఎస్పీ హర్షితలు అభినందించారు.

గణంగా మాల మృతవీరుల దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మాల జాతి రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ప్రాణాలు అర్పించిన ఆగష్టు -11 తేదీన దేశ వ్యాప్తంగా మాల మృతవీరుల దినోత్సవంగా జరుపుకోవడం వారి త్యాగాలను గుర్తుచేసుకోవడం చాలా గొప్ప విషయమని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోగిశ. రామకృష్ణ అన్నారు. శుక్రవారం చిన్న పల్లి వారి వీధి లోని జిల్లా మాల మహానాడు కార్యలయం లో జరిగిన మాల మృతవీరుల దినోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొని మృతవీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆశయసాధనకు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఎస్సి లు అందరకూ ఒకేరకమైన విద్య, ఉద్యోగ, ఉపాధి, ధార్మిక రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని పొందుపరిస్తే అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించి మాలలకు రిజర్వేషన్లు తీసివేసి మాదిగ మరియు దాని ఉపకులాలకు పెంచడం పై మాలలు అందరూ ఆగ్రహించి 1997 ఆగష్టు 11న మాల మహానాడు ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినప్పుడు లక్షలాదిమంది మాలలు హైదరాబాద్ ముట్టడికి వెళ్లగా అప్పటి చంద్రబాబు ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా లాఠి ఛార్జి చేసి, భాష్ప వాయువు ప్రయోగించి , గుర్రాలతో తొక్కించి అంతటితో ఆగకుండా బషీరా భాగ్ ప్రెస్ క్లబ్ వద్ద జరిపిన పోలీస్ కాల్పులలో నలుగురు మాల నాయ కులు మృతి చెందడం జరిగింది. వేలాదిమంది కాళ్ళు, చేతులు విరగకొట్టుకొని, తలలు పగిలి తీవ్రంగా గాయాలు పడ్డారు. అప్పటి నుండి ప్రతీ ఏడాది ఆగష్టు 11 న జాతి కోసం ప్రాణాలు త్యాగం చేసిన రోజు కావున" మాల మృత వీరుల దినోత్సవం గా " జరుపుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పాడ. పైడితల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి చీడి. రామకృష్ణ, జిల్లా కార్యదర్సులు దమరసింగి. ఈశ్వరరావు, ఎద్దు. మనోహర్, మైలిపిల్లి. సింహాచలం, జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్రీ. సంతోషి, జిల్లా కార్య వర్గ సభ్యులు కోరాడ. నారాయణరావు, గొందేలా. శంకరావు, రొయ్యి అప్పారావు, డెంకాడ. పైడిరాజు, బోనేల.దుర్గాప్రసాద్, లోపింటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ సమష్టిగా వుండాలి

విశాలాంధ్ర-తెర్లాం: 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ క్రీడలలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కెప్టెన్ గా క్రికెట్లో ఒక సమూహంగా ఏర్పడి సర్పంచులు, ఎంపీటీసీ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న గౌరవ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను ఉద్దేశించి ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ ఇది చాలా సంతోషకరమైన విషయం అని, ప్రతీ ఒక్కరూ సమిష్టిగా వుండాలి అనే ప్రాతిపధికగా ఒకే తాటిపై తీసుకొని రావడానికి, మానసికంగా దృఢపడడానికి మరియు ఉత్సాహముగా వుంచడానికి, వినోదం పంచడానికి, స్నేహభావం పెంపొందించడానికి క్రీడలు థోహదపడతాయి కావున ప్రతీ ఏటా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. మరిముఖ్యంగా ఎన్నో కార్యకలాపాలలో బిజీగా వున్నా ఆహ్వానాన్ని మన్నించి వచ్చి పాల్గొని ఉత్సాహ పరచినందుకుగాను మరియు మండలం అభివృద్ధిలో ఎల్లప్పుడూ చేదోడు వాదోడుగావుంటూ అన్ని కార్యక్రమాలలో సహకారం అందిస్తున్నందుకు సర్పంచ్లు, ఎంపీటీసీలకు ధన్యవాదములు తెలిపారు.

డి.ఎస్సీ 98 ఉపాధ్యాయుల ఆత్మీయ అభినందన సభ నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: డి.ఎస్సీ98 ఉపాధ్యాయ సిబ్బంది ఉత్తమ విద్యను అందించేందుకు కృషిచేసి విద్యార్థులలో మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు సూరిదేముడు, ముప్పల వెంకటరమణలు పిలుపునిచ్చారు.శుక్రవారం సాయంత్రం స్తానిక మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో డిఎస్సీ 98 ఉపాధ్యాయుల ఆత్మీయ అభినందన సభను జిల్లా అధ్యక్షులు పూడి శంకరరావు,కార్యదర్శి జి. దామోదరరావు, పెంట మోహనరావు, సిరికి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులను, వివిధ ఉపాధ్యాయ సంఘాలనాయకులను వారు ఘనంగ సత్కరించారు. అందరి సహకారంతో, సూచనలు, సలహాలతో మెరుగైన బోధన పద్ధతులు పాటించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిద ఉపాధ్యాయ సంఘాల నాయకులు టి.గౌరు నాయుడు, పోల సత్యనారాయణ, చప్ప ఈశ్వరరావు, పల్లి శ్రీనివాసరావు, రెడ్డి శంకరరావు, అరసాడ మోహనరావు, డి. ఎస్సీ 98ఉపాధ్యాయులు దొగ్గ మోహనరావు, వెంకటరమణ,శ్రీనివాసరావు,సంధ్యారాణి,త్రివేణి, భాస్కరరావు,సత్యనారాయణ తదితర ఉపాధ్యాయులతోపాటు సిఆర్పీలు అనసూయ, గణేష్, రమేష్,దామోదర్, రతీ దేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాదాచారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

ఎస్సై సురేంద్ర నాయుడు

విశాలాంధ్ర-రామభద్రపురం: రోడ్డు మీద నడిచేటప్పుడు పాదాచారులు రోడ్డు నిబంధనలు పాటించి నడవాలని స్థానిక ఎస్సై సురేందర్ నాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బైపాస్ జంక్షన్ లో జాతీయ రహదారిపై పాదాచారులకు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రయాణికులు రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులు చూసుకొని రోడ్డు దాటాలని కోరారు. నిబంధనలను పాటించకపోతే ఒక్కొక్కసారి ప్రాణాలు కూడా పోగొట్టుకోవాల్స వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ నియమాల పాటిస్తే ప్రమాదాలు జరగకుండా నియంత్రించవచ్చని అన్నారు. అలాగే వాహనదారులు కూడా రోడ్డు నిబంధనలు కు సంబంధించిన చూసి క బోర్డులు ఉంటాయని వాటిని గమనిస్తూ వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాద చారులు వాహనదారులు పాల్గొన్నారు.

ప్రజాస్పందన పై జోనల్ ఇన్ఛార్జీల ఆరా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 30వ డివిజన్ బొబ్బాది పేట నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జిలు కోలగట్ల తమ్మన్న శెట్టి, డాక్టర్ వి ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందు తున్నాయి, ప్రజాస్పందన ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. పథకాలు పొందలేని వారి ఇళ్లకు కూడా వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృతంలో వైసీపీ ప్రభుత్వ విధానాలను వివరిస్తూ ముందుకు సాగారు. స్థానిక సమస్యల పైన ఆరా తీశారు.వాటి పరిష్కారానికి అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కోలగట్ల తమ్మన్న శెట్టి, స్థానిక కార్పొరేటర్ తోగురోతు సంధ్యారాణి మాట్లాడుతూ అవినీతి రహితంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అందిస్తున్న పథకాలు నిష్పాక్షికంగా పారదర్శకంగా అందుతున్నాయా లేదా అని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అడిగి తెలుసు కోవడం గొప్ప సాహసోపేతమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నారాయణప్పడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



శాలాంధ్ర-విజయనగరం అర్బన్: నగరంలోని 10వ నెంబర్ సచివాలయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాములనాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డ్లను పరిశీలించారు. అనంతరం 10, 34 సచివాలయాల పరిధిలోని బూత్ లెవెల్ అధికారుల ఇంటింటి ఓటరు జాబితా పరిశీలన సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. శతశాతం ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ లెవెల్ అధికారులు పూర్తి పారదర్శకంగా ప్రతి ఇంటికి వెళ్లి అవసరమైన మార్పులు చేర్పులు చేసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియలో వాలంటీర్లు ప్రమేయం లేకుండా చూడాలన్నారు. బూత్ లెవెల్ అసిస్టెంట్ల ని అనుసంధానం చేసుకొని ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

అభివృద్ధి, సంక్షేమ గురించి మాట్లాడే అర్హత ప్రతిపక్ష పార్టీల నేతలకు లేదు

బాడాం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ%శీ% గురించి మాట్లాడే అర్హత ప్రతిపక్ష పార్టీలు నాయకులుకు లేదని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తీవ్రంగా ఘాటు విమర్శలు చేశారు. శుక్రవారం నాడు కొండలావేరు సచివాలయం పరిధిలో గల బాడాం గ్రామం లో గడవ గడవకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భహిరంగ సభలో చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా వున్న సమయంలో అభివృద్ధి కోసం ద్రుష్టి సారించ కుండా ఇప్పుడు అభివృద్ధి పై శ్రద్ద ఎందుకు పుట్టికొచ్చిందో చెప్పాలని అన్నారు. ఎన్నికలు దగ్గరు పడుతున్నకొద్ది ప్రజలు పైన, ప్రాజెక్టులు పైన ప్రేమ పుట్టుకురావటం ఆశ్చర్యంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ నేతలుకు నియోజకవర్గం లో ఎన్ని గ్రామాలు వున్నాయో తెలియదు గాని అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం లో మెరకముడిదాం మండలం అభివృద్ధి చెందింది అంటే ఒక్క మంత్రి బొత్స సత్యన్నారాయణ వలన జరిగింది అని చెప్పటం లో సందేహం లేదు అని అన్నారు. ఈ రోజు ప్రతీ గ్రామానికి తారు రోడ్లు, ఇల్లులు నిర్మానాలు జరగాయి అంటే దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిలు పుణ్యమేనని చెప్పాలి. ప్రజలకు, రైతులుకు నేరుగా ఇంటిముంగిటకే సేవలు అందించాలన్న ఉద్దేశ్యం తో సచివాలయం, రైతుభరోసా కేంద్రాలును ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని ఆయన కొనియాడారు. పార్టీలుకు, కులాలుకు, మతాలుకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందన్నారు. లంచాలకు తావులేకుండా పథకాలు నేరుగా లబ్దిదారుడుకు అందుతుందన్నారు.అనంతరం గడప గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్దిదారులును అడిగితెలుసుకున్నారు. అర్హులై ఉండి, పథకాలు అందని లబ్ది దారులుకు అధికారులు తో మాట్లాడి అక్కడికక్కడే సమస్య పరిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కె వెంకటరావు, ఎస్ రమణరాజు, టి వేణుగోపాల్ రావు,బూర్లే నరేష్, వైస్ ఎంపిపి హరిబాబు,సర్పంచ్ కె కళావతి, ఎంపిటిసి సత్యవతి,ఎంపిడిఓ రత్నం, డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్ , ఏపిఓ పెదప్పలనాయుడు, పిఆర్ ఎఇ హరికృష్ణ, గ్రామీణ నీటిపారుదల శాఖ ఎఇ పార్వతి, ఎంఇఓ చంద్రశేఖర్, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలం, పెరిపి సచివాలయ పరిధిలో పెరిపి గ్రామంలో గడప గడప కి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్దన్....... వైస్సార్సీపీ పాలనలో సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయని ఏ గడపకు వెళ్లిన ప్రజలు ఉత్సాహంతో ఉన్నారని, చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు.....భుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నెరవేర్చిన హామీలను ఇంటి ఇంటా వివరిస్తూ ప్రజల సమస్యలపై ఆరా తీశారు సీఎం జగన్మోహన్ రెడ్డి గారు తమ కుటుంబానికి పెద్ద కొడుకుగా అన్ని అందిస్తున్నారని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కేవలం సీఎం జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలెవ్వరు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరన్నారు. లిగ్రామంలో తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల పార్టీ సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఇటకర్లపల్లి సర్పంచ్ మీసాల వెంకటరమణ, గొల్లలములగం సర్పంచ్ కరిమజ్జి శ్రీనివాసరావు, పెరిపి సర్పంచ్ కోరాడ పృథ్వి, ఎంపీటీసీ కరణం చిన్నంనాయుడు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోరాడ నారాయణరావు, వైస్ సర్పంచ్ లెంక రాజారావు, చీపురుపల్లి మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్, దన్నాన సత్యనారాయణ మరియు ఇతర నాయకులు సచివాలయ కన్వీనర్లు, మరియు పార్టీ కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది, మండల అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వైస్సార్ క్రాంతి పథం సిబ్బంది, ఆర్ఈసీఎస్ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ సిబ్బంది మరియు మండలంలో అన్ని ప్రభుత్వ శాఖలు పాల్గొన్నాయి.

సంక్షేమ పథకాలతో సంతోషంగా వున్నకుటుంబాలు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 25వ డివిజన్ కన్యకా పరమేశ్వరి ఆలయం నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారుల వివరాలతో కూడిన బుక్లెట్లను అందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన తీరు పట్ల ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. పథకాలు అందుతూ తమ కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని స్థానికులు చెప్పడంతో హర్షాతిరేకాలు వెల్లి విరిసాయి. మంగళ వీధి ప్రాంతంలో అధికారులతో కలియతిరిగి అక్కడ ఏర్పాటు చేసిన ప్రధాన కాలువ పరిస్థితిని పరిశీలించారు. వర్షం కురిసే సమయంలో వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. అందరూ సంతృప్తి వ్యక్తం చేయడంతో ఆనందంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సాగింది. అదేవిధంగా 19వ డివిజన్ లంకపట్నం రామ మందిరం నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జిలు కోలగట్ల కృష్ణారావు బంగారు నాయుడు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో స్థానిక డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్ని ప్రాంతాలలో తిరుగుతూ అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నా రన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు, ధ్రువపత్రాలు అందిస్తున్నట్లు చెప్పారు. జగనన్న సురక్ష పథకం కింద సులభతరమైన రీతిలో ఉచితంగా ధ్రువీకరణ పత్రాలను అందించినట్లు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విధానాలు వెల్లడించడంతోపాటు స్థానిక సమస్యల పైన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆరా తీస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చొరవ చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చులయ యాదవ్, వైసీపీ నాయకులు పొట్నూరు శ్రీనివాసరావు, లంక వరలక్ష్మి, యడ్ల రాజేష్, బోడసింగి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేయించాలి



విశాలాంధ్ర -కురుపాం: 1నుండి 19 సంవత్సరాల మద్య వయస్సు గల వారు ఏడాదికి ఓమారు నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని నీలకంఠాపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ అభినవ్ కుమార్ సూచించారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా నీలకంఠాపురం పంచాయతీ ధర్మలక్ష్మీపురం గ్రామం ప్రభుత్వ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో 30మంది చిన్నారులకు నులిపురుగుల మాత్రలను వేశారు. డాక్టర్ అభినవ్ కుమార్ మాట్లాడుతూ 1-2 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ అర ముక్క, 2-19 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పట్టించాలని అన్నారు. దీనివల్ల నులిపురుగులు నిర్మూలమై పిల్లల్లో రక్తహీనత రాకుండా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి పుష్పలత, హెల్త్ అసిస్టెంట్ రామారావు, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీమంత్రి కిషోర్ దేవ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బోనెల..



విశాలాంధ్ర-కురుపాం: కేంద్ర మాజీ మంత్రి టిడిపి సీనియర్ నాయకులు వైరచర్ల కిషోర్ చంద్ర సూర్యనారాయణదేవ్ ను కురుపాం కోట వద్ద పార్వతీపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయచందు శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు గూర్చి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కిషోర్ చంద్రదేవ్ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈయనతో పాటు పార్వతీపురం నియోజకవర్గ టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ బ్రోచర్ విడుదల...

విశాలాంధ్ర-కురుపాం: త్వరలో కురుపాం లో యువనాయకుడు వైరిచర్ల. వీరేష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో ప్రారంభించబోయె అన్న క్యాంటీన్ కు సంబంధించిన బ్రోచర్ ను తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా. చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం ,రావాడ జంక్షన్ లలో అన్న క్యాంటీన్ ఏర్పాటు కు చర్యలు చేపట్టారు.

నూతన రైతు భరోసా కేంద్రం ఎమ్మెల్యేచే ప్రారంభం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో లోచర్ల గ్రామంలో 21 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరై ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు,ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు,ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జిరావు, జడ్పీటీసీ ప్రతినిధి గర్భాపు రామారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.